# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 26 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 26-4 -2025 | వెల : .రూ. 5.00




### దేశాన్ని చీల్చడమే
## ఉగ్రవాదుల లక్ష్యం

**ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం**

**శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్**

**శ్రీనగర్ ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ -మిగతా 2 లో



### భారత్-పాక్ బోర్డర్ లో
# హై టెన్షన్

**భారత్ పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు**

- నియంత్రణ రేఖ వద్ద ఉద్రిక్తతలు
- కాల్పులకు తెగబడ్డ పాక్ బలగాలు
- శత్రువుల దాడిని తిప్పికొడుతున్న భారత ఆర్మీ
- లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీ హతం


**శ్రీనగర్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. పాకిస్థాన్ దళాలు.. భారత్ పోస్టులపై కాల్పులకు తెగబడ్డాయి. దీంతో అప్రమత్తం అయిన భద్రతా బలగాలు తీవ్రంగా తిప్పికొట్టాయి. -మిగతా 2 లో



### ఉగ్రదాడకి నిరసనగా
## కొవ్వొత్తుల ర్యాలీ

**ర్యాలీలో పాల్గొన్న సీఎం రేవంత్ తదితరులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం -మిగతా 2 లో



### జేబులు నింపుకునేందుకే
## కాళేశ్వరం కట్టారు

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు
- బీఆర్‌ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రైతులకు బీఆర్‌ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో -మిగతా 2 లో



## సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం


**ఆనాడు కేసీఆర్ ఇక్కడి నుంచే కదిలారు**

**యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు**

**సిద్దిపేట ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి -మిగతా 2 లో

### పాకిస్తానీలను గుర్తించి
# వెనక్కి పంపండి

- పాక్ పౌరుల జాబితా పంపండి
- రాష్ట్రల సీఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద -మిగతా 2 లో

## సింధు జలాలు ఆపేస్తే మోడీ ఊపరి ఆపేస్తాం

**-మోడీ లక్ష్యంగా హాఫీజ్ ప్రేలాపనలు**



**లాహోర్,ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** పాకిస్థాన్ బేస్డ్ ఉగ్రవాద సంస్థ లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ ముహమ్మద్ సయీద్ కారుకూతలు కూశాడు. పీఎం మోదీ టార్గెట్ గా పిచ్చి ప్రేలాపనలు చేశాడు. సింధు జలాలను ఆపేస్తే, మీ ఊపిరాపేస్తామంటూ ఉన్మాదపే ప్రేలాపనలు పేలాడు. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి వెనుక కూడా 26/11 ముంబయి దాడుల మాస్టర్ మైండ్.. హాఫీజ్ సయీద్ హస్తం -మిగతా 2 లో



## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం విజయం..

**ఎంఐఎం క్యాండిడేట్‌కు 63 ఓట్లు**

**హైదరాబాద్** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం గెలుపొందింది. ఆ పార్టీ అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ విజయం సాధించారు. క్రాస్ ఓటింగ్‌పై గంపెడాశలు పెట్టుకున్న బీజేపీకి భంగపాటు తప్పలేదు. మొత్తం పోలైన ఓట్లలో ఆ పార్టీ అభ్యర్థి గౌతమ్‌రావుకు 25 ఓట్లు మాత్రమే రాగా, ఎంఐఎం క్యాండిడేట్‌కు 63 ఓట్లు వచ్చాయి.22 ఏండ్ల తర్వాత జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం మాత్రమే పోటీచేశారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీకి దూరంగా ఉన్నాయి. ఈ నెల 23న ఎన్నిక జరిగింది. ఇక్కడ మొత్తం 112 మంది ఓటర్లు ఉన్నారు. ఎంఐఎంకు 49 ఓట్లు ఉండగా, ఇతర పార్టీల మద్దతుతో విజయం సాధించారు.

### నోవాటెల్‌లో భారత్
## సమ్మిట్ ప్రారంభం



**-సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్,ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. -మిగతా 2 లో

## పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలి



**హైదరాబాద్ ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. -మిగతా 2 లో

# భారత్-పాక్ బోర్డర్ లో హై టెన్షన్

(మొదటి తరువాయి)

పాక్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నాయి. తాజా కాల్పుల నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ఎల్‌ఓసీ దగ్గరకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీ చీఫ్ కాశ్మీర్ పర్యటనలో ఉండగా పాక్ ఈ దుస్సాహసానికి ఒడిగట్టింది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే సింధు జలాలను నిలిపివేసింది. అలాగే పాక్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా పాక్ బోర్డర్‌ను నిలిపివేయడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకుంది. భారత్ తీసుకుంటున్న పరిణామాలతో పాక్ భయాందోళనకు గురవుతోంది. దీంతో భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అందుకు తగ్గట్టుగా భారత్ కూడా తిప్పికొట్టేందుకు సిద్ధపడుతంది. మంగళవారం పహల్గామ్ ఉగ్ర దాడిలో దాదాపు 26 మంది చనిపోగా.. పదుల కొద్దీ గాయాలు పాలయ్యారు. ఇక మృతదేహాలను ఆయా ప్రాంతాలకు అధికారులు తరలించారు. ఈ దాడిలో 5-6 ఉగ్రవాదులు పాల్గొన్నట్టుగా తెలుస్తోంది. ఈ ముష్కరులకు స్థానికులు కూడా సపోర్ట్ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

**-లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీ హతం**

పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ముకశ్మీర్ అంతటా భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టారు. ఉగ్రమూకల కోసం రాష్ట్రమంతటా జల్లెడ పడుతున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీని భద్రత బలగాలు మట్టుబెట్టాయి. బందీపొరాలో అల్తాఫ్ ఉన్నట్లు- సమాచారం తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసులు జంటగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ముందు ఓ ఉగ్రవాది ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా బలగాల్లో ఓ అధికారికి బులెట్ తగిలింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి.

**– పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు**

పెహల్‌గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం అప్రమత్తమైంది. పొరుగు దేశంతో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు చేసింది. ఇప్పటికే సెలవులపై వెళ్లిన జవాన్లు వెంటనే రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. జమ్ము కశ్మీర్ పరిస్థితులపై అన్ని మిలిటరీ విభాగాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ము కశ్మీర్ అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో కూడా సైన్యం భద్రతను కట్టుదిట్టం చేసింది. కశ్మీర్‌లోయ మొత్తం భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. కశ్మీర్ ప్రాంతంలో ఎక్కడికక్కడ భద్రతా దళాలు మోహరించాయి. ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టాయి. అన్ని వైమానిక స్థావరాల్లోనూ యుద్ధ విమానాలు కథన రంగంలోకి దిగేందుకు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు నావికాదళం సముద్రతీర ప్రాంతాల్లో భారీ ఎత్తున యుద్ధ నౌకలను మోహరించింది. సరిహద్దులకు వేలాదిమంది సైన్యాన్ని తరలిస్తున్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉంది. మరోవైపు జమ్ము కశ్మీర్‌లో పరిస్థితిని సమీక్షించేందుకు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కాసేపటి కిందే కశ్మీర్ చేరుకున్నారు. శ్రీనగర్, ఉదమ్‌పూర్‌లో ఆయన పర్యటించనున్నారు. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. ఎల్‌వోసీ వద్ద ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీయనున్నారు. తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ద్వివేది వారికి దిశానిర్దేశం చేయనున్నారు. పెహల్‌గామ్ ఉగ్రదాడి ఘటనాస్థలాన్ని కూడా ఆయన పరిశీలించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం కట్టారు

(మొదటి తరువాయి)

ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్‌ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్‌ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్‌ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్‌ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# పాకిస్తానీలను గుర్తించి వెనక్కి పంపండి

(మొదటి తరువాయి)

చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటుందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలి

(మొదటి తరువాయి)



ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

(మొదటి తరువాయి)



వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి తరువాయి)

ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

## ఉగ్రదాడకి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

(మొదటి తరువాయి)

భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

(మొదటి తరువాయి)

వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్‌ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

## సింధు జలాలు ఆపేస్తే మోడీ ఊపరి ఆపేస్తాం



(మొదటి తరువాయి)

ఉన్నట్టు- గుర్తించిన సంగతి తెలిసిందే. హాఫీజ్ ముహమ్మద్ సయీద్ పాకిస్తానీ తీవ్రవాది. లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా పాకిస్తాన్ నుండి పనిచేస్తోంది.ఈ విభాగానికి తొలినాళ్లలో షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి లష్కరే చీఫ్ హాఫీజ్ సయ్యద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. డిప్యూటీ హెడ్‌గా సైపుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ ఇరూ పాక్ నుంచే ఎల్‌ఈటీ కార్యకలాపాలను నడిపిస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. పాక్ సైన్యం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ టీఆర్‌ఎఫ్ గ్రూపులకు సైద్ధాంతికపరమైన మద్దతు మాత్రమే కాదు.. అన్నిరకాలుగా మద్దతు ఇస్తున్నాయని భారత గూఢచార సంస్థలు నిగ్గుతేల్చాయి.

**తెలుగు పంచాంగం 26/4/2025,శనివారం**

మాసం: చైత్రమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి: త్రయోదశి -ఉదయం 8:28 వరకు, అనంతరం చతుర్దశి ప్రారంభం
నక్షత్రం: ఉత్తరాభాద్ర - ఉదయం 6:27 వరకు, అనంతరం రేవతి

**సూర్యోదయం - సూర్యాస్తమయం**
సూర్యోదయం: ఉదయం 5:56 AM
సూర్యాస్తమయం: సాయంత్రం 6:31PM

**చంద్రోదయం - చంద్రాస్తమయం**
చంద్రోదయం: తెల్లవారుజామున 4:27 AM
చంద్రాస్తమయం: సాయంత్రం 4:10 PM

**శుభ సమయాలు**
అమృతకాలం: రాత్రి 1:31 AM నుండి 2:56 AM వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:48 AM నుండి 12:39 PM వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:19 AM నుండి 5:07 AM వరకు

**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 9:05 AM నుండి 10:39 AM వరకు
యమగండం: మధ్యాహ్నం 1:48 PM నుండి 3:22 PM వరకు
దుర్ముహూర్తం: ఉదయం 7:37 AM నుండి 8:27 AM వరకు
వర్జ్యం: సాయంత్రం 5:03 PM నుండి 6:28 PM వరకు

# అంగన్వాడీలకి వేసవి సెలవులు ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కి వినతిపత్రం సమర్పించడం జరిగింది**
**-సిఐటియు వనపర్తి శాఖ**



**వనపర్తి,ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మర్రికుంట నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్ల కి అంగన్వాడీలు సిఐటియు నాయకుల బృందం వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ అధ్యక్షతన ధర్నా ప్రారంభమైంది ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ అంగన్వాడీలకి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేసవి సెలవులని ప్రకటించాలని, కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీ లక్కీ వేసవి సెలవులు రెండు మాసాలు ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ లక్కీ కర్ణాటక మాదిరిగానే వేసవి సెలవులు ఇవ్వాలని ఈ సందర్భంగా వారి డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినటువంటి కార్మికుల డిమాండ్స్ ని వెంటనే అమలు పరచాలని వారు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కొడ్స్ ని రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరగబోతుందని ఈ సమ్మెలో అంగన్వాడీలు ఆదిత్య సంఖ్యలో పాల్గొని నాలుగు లేబర్ కోడలు రద్దు అయ్యే వరకు పోరాటం చేయాలని వారు కార్మికులని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు జ్యోతి, సుమతి, సంధ్య, రేణుకలత, సువర్ణ, నిర్మల, కృష్ణవేణి, సరళ, నిర్మల, సిఐటియు నాయకులు మద్దిలేటి, నందిమాళ్ళ రాములు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గడ్డి కోపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సమ్మిట్ లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నేటి నుంచి హైదరాబాద్ లోని హెచ్.సి.సి. లో జరుగుతున్న భారత్ సమ్మిట్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో వందకు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరు అయ్యారు. దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ కు హాజరు కానున్నారు.రాష్ట్రాన్ని పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి, మేధో నాయకత్వంలో అగ్రగామిగా నిలిపేందుకు ఈ సదస్సు కీలకం కానున్నది. రాష్ట్రంలో దేశవిదేశీ పెట్టుబడులను పెంచడం, రాష్ట్రాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయడం,సాంకేతిక ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడం తదితర సదస్సులో భాగంగా ఉన్నాయి. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రంలోని వనరులు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించారు. ఈ సదస్సులో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు .

# దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో వరంగల్ సభకు కడ్తాల్ నుండి కదం తొక్కిన గిరిజన మహిళలు






**-సభకు భారీగా తరలి రావాలని ఇంటి ఇంటికి తిరిగి బొట్టు పెట్టి ఆహ్వానించిన మహిళలు**

**కడ్తాల్,ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించబోతున్న బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు కడ్తాల్ మాజీ జెడ్పీటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ గిరిజన మహిళలు కదం తొక్కారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీ నుండి ఇంటింటికి తిరిగి గడపగడపకు బొట్టు పెట్టి ప్రతి మహిళ సభకు హాజరుకావాలని ఆహ్వానించారు. వరంగల్ సభకు కల్వకుర్తి నియోజకవర్గంలోని 212 తాండాల నుండి ప్రతి గిరిజన సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ప్రతిజ్ఞ చేశారు. మళ్లీ కెసిఆర్ ను సీఎం చేసేంతవరకు తమ పట్టును విడబోమని గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు తాండాలకు గుర్తింపు ఉండేది కాదని, కనీసం గుక్కెడు మంచినీళ్లు తాగుదామన్నా కూడా దొరకని పరిస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గిరిజనులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా ఆరు శాతం ఉన్న రిజర్వేషన్లను 10% పెంచి అన్ని రకాలుగా ప్రోత్సహించిన కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని సూచించారు. దానితోపాటు తమ ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా చేసిన ఘనుడు కేసీఆర్ అని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన చూస్తుంటే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నామో రేవంత్ సర్కార్ మళ్లీ ఇప్పుడు ఆ పరిస్థితులను పునరావృతం చేస్తుందని సూచించారు. అడుగులు అడుగేస్తూ అందరిని కలుపుకుంటూ కదం కదం తొక్కి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ప్రియతమ నాయకుడు కెసిఆర్ ని మళ్లీ సీఎం చేసేంతవరకు అలుపెరగని పోరాటం చేస్తామని సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావ్**



**భువనగిరి,ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావ్ తెలిపారు. భువనగిరి మండలం బాలంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్, తాడూరి నరసింహ, రంగా కృష్ణయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఘనంగా నిర్వహించుకుందాం

**-టీవీఎన్ రెడ్డి పిలుపు**



**దేవరకొండ, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈ నెల 27న ఆదివారం వరంగల్‌లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఘనంగా జరుపుకుందాం దేవరకొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ సభ బీఆర్ఎస్ రాజకీయ జీవనయాత్రలో మైలురాయిగా నిలవబోతుందని, అందుకు అందరూ ఏకతాటిపైకి వచ్చి, కృషిచేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తవుతున్న ఈ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయాలను, అభివృద్ధి పరంగా రాష్ట్రం సాధించిన మైలురాళ్లను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పే వేదికగా ఈ సభ ఉండబోతోందని ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు నేతృత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు నడిపించిన ఘనత బీఆర్ఎస్‌కే చెందుతుందని స్పష్టంచేశారు. ఇదే సమయంలో, కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించిన టీవీఎన్ రెడ్డి – అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ నేతలు వనరులను దుర్వినియోగం చేస్తూ, తెలంగాణ ప్రతిష్ఠను దిగజార్చేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోకుండా స్వలాభం కోసం ఆచరణలో ఉన్నారని ఆక్షేపించారు. ఓరుగల్లు సభకు దేవరకొండ మండలంనుంచి భారీగా శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని, "దండులా కదులుదాం – ఓరుగల్లు గడ్డ మీద దుమ్ము దులుపుదాం" అంటూ పిలుపునిచ్చారు.

# పాతికేళ్ల బిఆర్ఎస్ రజతోత్సవ పండగకు తరలిరండి

**కల్వకుర్తి నియోజకవర్గం నుండి భారీగా తరలివచ్చే విధంగా కృషి చేయాలని ఉప్పల వెంకటేష్ గుప్తాను ఆదేశించిన కేటీఆర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ ప్రజా గొంతుకలను ఏకం చేసి తెలంగాణ సాధనలో ముందుండి నడిపించిన బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ మన తెలంగాణ ఇంటి పండు సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా లకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన నివాస గృహంలో ఉప్పల వెంకటేష్ గుప్తా,గంప వెంకటేష్ గుప్తాలు కలుసుకొని భగవద్గీతను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జిల్లా, ఎల్కతుర్తిలో జరిగే సభకు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, దండులా కదలిరావాలని గ్రామ గ్రామాన ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా రజతోత్సవ సభకు సంబంధించిన గోడరాతలు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి బహిరంగ సభకు ఈ నెల 27న ప్రణాళిక బద్ధంగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ మేరకు నియోజకవర్గంలో అవసరమైన ప్రదేశాలలో గోడరాతలు రాయిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం నుండి ప్రతి గ్రామం నుంచి బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు సొంత పార్టీ పండుగకు దండుగా కదిలి రావాలని కోరారు. కేటీఆర్ కలిసిన వారిలో బి.ఆర్.ఎస్ నాయకులు గోపాల్ నాయక్, ఓరుగంటి వెంకటరెడ్డి, గణేష్, వంశీ తదితరులు ఉన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.

అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.

ఈమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## మాడుగులలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం



**మాడుగుల, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల మండల కేంద్రంలో జరిగిన లిజై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లి కార్యక్రమం భారత రాజ్యాంగంపై అవగాహన పెంచడం మరియు మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారసత్వాలను గౌరవించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా 38 మంది లబ్ధిదారులకు లి17 లక్షలలి విలువైన చెక్కులు పంపిణీ చేయబడింది. అలాగే, లిభూభారతి చట్టంపైలి అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుట్ట కిషన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జంగయ్య వంటి ప్రముఖులు పాల్గొన్నారు. విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు పలు మాజీ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్తాన్ ముర్దాబాద్

- కద్తాల్ లో ముస్లిం మైనార్టీల ర్యాలీ
--ఉగ్రవాదులను అంతమొందించాలని పిలుపు



**కద్తాల్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా కద్తాల్ మండల కేంద్రం లో ముస్లిం మైనార్టీలు ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల చేష్టలపై కదం తొక్కారు. ప్రధానమంత్రి మోడీ ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలంటూ శుక్రవారం నమాజ్ ప్రార్థనల అనంతరం పెద్ద ఎత్తున కదలి వచ్చారు. నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయం లో ముస్లిం ప్రజల భాగస్వామ్యం ఉంటుందని ఎలాంటి సందేహాలు అవసరం లేదని తామందరం భరతమాత బిడ్డలం అంటూ స్పష్టం చేశారు. భారతదేశ ఒక సెక్యూలర్ దేశమని ఇందులో ఎలాంటి సందేహం ఉండబోదని రాజకీయ నాయకులు పార్టీల స్వార్థం వీడి దేశ భద్రతకు దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమయం వస్తే ముందుగా నిలబడేది ముస్లిం పౌరులేనని పాకిస్తాన్ అడ్డగోలు చేష్టలను చూస్తూ ఊరుకోమని భారతమాత బిడ్డలమే అందరం అంటూ నినదించారు. భారత ప్రధానమంత్రి మోడీ ఎలాంటి నిర్ణయం తీసుకున్న తమకు సమంజసమేనని ఈ దేశంలో మాత్రం టెర్రరిజం అనే భూతాన్ని పారద్రోలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు , హైమత్ జానీ , జహంగీర్ అలీ, ఆసిఫ్ అలీ, లాయక్ అలీ, మహమ్మద్ఇర్షాద్, జహంగీర్ బాబా, అక్బార్ అలీ, ఖాజా మైనొద్దీన్, అష్రాఫ్, గౌస్, బాబా, నదీమ్, ఇద్రిస్, మిస్సి, అత్తిక్, జావీద్, భారీ, లతీఫ్, నుభైద్,అబ్దుల్లా. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యుడి నిర్వాకం.. వైద్యం వికటించి వ్యక్తి మృతి!

**యాదాద్రి,ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్ఎంపీల చేష్టలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి.ఓ ఆర్ఎంపీ వైద్యుడు నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైంది. ఈ ఘటన యాదగిరిగుట్టలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్టకి చెందిన అన్నారం శివశంకర్ (26) పట్టణంలోని యోగానంద నిలయంలో వెనుక ప్రాంతంలో సెలూన్ షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం కడుపునొప్పితో పాటు ఛాతి పట్టివేస్తున్నట్లుగా అనిపించడంతో స్థానికంగా ఉన్న ప్రశాంత్ నర్సింగ్ హెూమ్‌కు వెళ్లాడు. వెంటనే అక్కడి ఆర్ఎంపీ వైద్యుడు ఉపేందర్ కడుపునొప్పికి సంబంధించి చికిత్స చేశాడు. కడుపునొప్పి తగ్గడంతో మూత్రం వస్తుందని బెడ్ పైనుండి లేచి వెళ్తున్న క్రమంలో శివశంకర్ ఒక్కసారిగా కుప్పకులాడు.ఆర్ఎంపీ వెంటనే అప్రమత్తమై వ్యక్తికి అక్సిజన్ అందిస్తూ గంటపాటు పరిశీలనలో ఉంచాడు. కాగా నొప్పి తగ్గక పోవడంతో పాటు చాతి కుడి వైపు విపరీతంగా నొప్పికి గురికావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు.



ఆలస్యంగా గుండెనొప్పిని పసిగట్టిన వైద్యుడు మెరుగైన చికిత్స కోసం భువనగిరికి తరలించాలని సూచించాడు. బంధువులు 108కు ఫోన్ చేయగా అంబులెన్స్ అలస్యంగా వచ్చింది. అదే అంబులెన్స్‌లో భువనగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిన్నట్లు అక్కడి వైద్యులు ధృవీకరించారు. మృతదేహంతో ఆస్పత్రి వద్ద బైఠాయింపు శివశంకర్ మృతికి ప్రశాంత్ నర్సింగ్ హెూం డైరక్టర్, ఆర్ఎంపీ వైద్యుడు ఉపేందర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బంధువులు మృతదేహంతో ఆస్పత్రి వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. శివశంకర్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందంటూ, కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు వైద్యుడు ఉపేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు ఈ విషయమై వైద్యుడిని వివరణ కోరగా శివశంకర్ కడుపునొప్పి, ఛాతి బరువుగా ఉందని ఆస్పత్రి రాగా చికిత్స అందించా. వెంటనే కడుపునొప్పికి సంబంధించిన ఇంజక్షన్‌ను గ్లూకోజ్ బాటిళ్లతో కలిపి ఇచ్చా. మొదటగా నొప్పి తగ్గిందని చెప్పాడు. ఆ వెంటనే ఛాతి నొప్పి అంటూ విపరీతంగా ఇబ్బంది పడ్డాడు. 20 నిమిషాల అనంతరం అతనికి గుండె నొప్పి అని పసిగట్టా. వెంటనే మెరుగైన వైద్యం కోసం భువనగిరికి తరలించాలని సూచించా. అంబులెన్స్ అలస్యంగా వచ్చింది. ఒక వైద్యుడిగా తాను చేయాల్సింది చేసినట్లు, తన తప్పేమి లేదని తెలిపాడు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్మిక శాఖ అధికారి




**భువనగిరి,ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కార్మికులు వేసవి కాలంలో పనిచేసే చోట తగు జాగ్రత్తలను పాటిస్తూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా కార్మిక శాఖ అధికారి మొయిఉద్దీన్ కార్మికులకు సూచించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేవ్ పూర్ చౌరస్తాలోని లేబర్ అడ్డ వద్ద కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని జిల్లా కార్మిక శాఖ అధికారి మొయిజ్ ఉద్దీన్ ప్రారంభించారు.

## "భూభారతి చట్టం-2025 రైతు సంక్షేమానికి కొత్త దిశ





- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ఆమనగల్లు, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రైతుల సమస్యలకు పరిష్కారం చూపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025పై మాడుగుల మరియు ఆమనగల్ మండలాల్లో శుక్రవారం అవగాహన సదస్సులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఈ చట్టం ద్వారా భూమి వివాదాలకు ముగింపు పలికే మార్గం ఏర్పడుతుందని తెలిపారు. భూభారతి చట్టంలో కొత్తగా ప్రవేశపెట్టిన అంశాలు రైతుల జీవితాలను సునిశితంగా మార్చగలవని అభిప్రాయపడ్డారు. భూమి హద్దుల వివాదాలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసత్ మార్పిడి లాంటి భూసంబంధ సమస్యలకు ఈ చట్టం దారితీస్తుందని వివరించారు. రీ సర్వే విధానం ద్వారా భవిష్యత్తులో ఏ విధమైన భూ




గొడవలు లేకుండా ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు సాగుతోందని అన్నారు. అప్పీల్ వ్యవస్థకు ఈ చట్టంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని కలెక్టర్ వివరించారు. రైతులు తమ సమస్యలకు న్యాయం పొందేందుకు ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే గ్రామ పాలన అధికారుల ద్వారా గ్రామస్థాయిలో సమాచారాన్ని సమర్థంగా పంచడంలో ప్రభుత్వం ముందంజ వేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. లంబాడీ గ్రామాల్లో బోరు మోటర్ల పంపిణీ చేసి, ఆ గిరిజనులకు ఉపయోగకరమైన భవిష్యత్‌ను అందించడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో ఏర్పడిన సమస్యలకు భూభారతి చట్టం శాశ్వత పరిష్కార మార్గాల్ని అందిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖాధికారులు, రైతులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ చట్టం రైతులకు భూమి హక్కుల పరిరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది.

## ఆర్థిక సహాయం చేసిన మాజీ జడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్



**దేవరకొండ, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
:గొట్టిముక్కల గ్రామానికి చెందిన నిరుపేద మల్లొజు బాలయ్యకి రూ.5000 ఆర్థిక సహాయం అందజేసిన దేవరకొండ మాజీ జడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడారి అయ్యన్న, మాజీ ఎంపిటిసి గమిలి బాధ్యనాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముకురోజు రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు మారుపాకుల గౌడ్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు.

## భారత్ వైఖరిని ఖండిస్తూ పాకిస్థాన్ సేనేట్‌లో తీర్మానం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెహల్గామ్ దాడితో పాకిస్థాన్‌కు లింకున్నట్లు భారత్ చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ.. ఇవాళ పాకిస్థాన్ సేనేట్ లో ఏకగ్రీవ తీర్మానం చేశారు. కశ్మీర్‌లోని పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తమ దేశంపై ఆరోపణలు చేయడాన్ని భారత్ ఆపాలని నేషనల్ సెక్యూర్టీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని తీర్మానంలో పేర్కొన్నారు. డిప్యూటీ ప్రధాని ఇషాక్ దార్ ఆ తీర్మానం ప్రవేశపెట్టారు. పాకిస్థాన్ పూర్తి సామర్థ్యంతో ఉన్నదని, తమ నేలను కాపాడేకునేందుకు సిద్ధంగా ఉందని, జల ఉగ్రవాదమైనా, సైనిక కవ్వింపు అయినా.. ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు దార్ తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీయడం పాకిస్థాన్ విలువలకు వ్యతిరేకమని సేనేట్ తన తీర్మానంలో పేర్కొన్నది.

# రజతోత్సవ సభాస్థలిని పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

-భారత రాజకీయ చిత్రపటంలో వరంగల్ సభ చారిత్రాత్మకంగా నిలుస్తుంది
-ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి తరలివచ్చే బి.ఆర్.ఎస్ శ్రేణులకు ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయి
-సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



**వనపర్తి,ఏప్రిల్ 25( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
వరంగల్ ఈనెల 27న జరిగే రజతోత్సవ సభ ఏర్పాట్లను ఉమ్మడి జిల్లా బి.ఆర్.ఎస్ శ్రేణులు తరలిరావడానికి రూట్ మ్యాప్ మాజీ ఎం.ఎల్.ఏ పెద్ది.సుదర్శన్ రెడ్డితో కలసి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపరిశీలించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కె.సి.ఆర్ఎన్నో చారిత్రాత్మక సభలు నిర్వహించారని అంతకు మించి సభను నిర్వహించి బి.ఆర్.ఎస్ తన రికార్డును మరోసారి రుజువు చేసుకోబోతున్నదని అన్నారు.పది లక్షల మందికి తగ్గకుండా ఉండే ఈ సభకు పార్టీ అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర సాధకుడు కె.సి.ఆర్ చేయబోయే దిశా నిర్దేశం కోసం తెలంగాణ ప్రజలే కాక యావత్ భారత ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేస్తారని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మండల,పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్గౌడ్, వనం.రాములు,మాణిక్యం, రాళ్ళ.కృష్ణయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, రఘుపతి రెడ్డి,దిలీప్ రెడ్డి,రఘుపతి రెడ్డి,విజయ్ కుమార్, కర్రేస్వామి, సామ్యానాయక్, శేషివర్ధన్ రెడ్డి,కుమార్ యాదవ్, ఎల్లారెడ్డి, వడ్డే.రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రాచీన కళారూపాలకు ప్రోత్సాహం



**వెల్దండ, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ పట్టణ పరిధిలోని పోతేపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ కళాబృందం నిర్వహించిన ముని రంగ స్వామి స్టేజి నాటకానికి వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఆర్థిక సాయం అందజేశారు. ప్రాచీన కలలు అంతరించిపోకుండా ఉన్నతంగా నిలిపేందుకు 10,116 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ, ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలకు కళలు అత్యంత ముఖ్యమని, వాటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉందని పేర్కొన్నారు. కళల గొప్పతనాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరవేయాలని కళాకారులు ఆకాంక్షించారు. అదేవిధంగా, కళాకారులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయుడు, చిన్న సైదయ్య, గోపాల్, వెంకటయ్య తదితర కళాకారులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# నీలగిరి ఎక్స్ ప్రెస్" కథనానికి స్పందించిన విద్యా శాఖ అధికారులు

- నిబంధనలు పాటించనీ విద్యా సంస్థలకు షోకాజ్ నోటీసులు
- తెలంగాణ విద్యా కమిషన్ చైర్పర్సన్ ఆకునూరి మురళి





తెలంగాణ విద్యా కమిషన్ చైర్పర్సన్ ఆకునూరి మురళి





**హైదరాబాద్,ఏప్రిల్ 25 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
"విద్యా పేరుతో నిలువు దోపిడీ" శీర్షికన నీలగిరి ఎక్స్ ప్రెస్ పత్రికలో ప్రచురితమైన కథనానికి తెలంగాణ విద్యా కమిషన్ చైర్పర్సన్ ఆకునూరి మురళి స్పందించారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఓ శ్రీ చైతన్య పాఠశాల తనిఖీ చేసి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. నిబంధనల ఉల్లంఘన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించకపోవడం,అధిక ఫీజులు వసూలు చేయడం ,పాఠశాలలో సదుపాయాలు సరిగ్గ లేకున్న ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకుంటాం అని త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖ ఓ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.

# ఉగ్ర దాడి కి నిరసనగా షాద్ నగర్ పట్టణం లో ముస్లిం ల కొవ్వొత్తుల ర్యాలీ




**షాద్ నగర్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మూకాశ్మీర్ లో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్ర దాడుల నేపథ్యంలో భారత దేశం లో ప్రతిరోజు నిరసనలు, ర్యాలీ లు జరుగుతున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్, షాద్ నగర్ ముస్లిం సోదరులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ నుండి పట్టణ ముఖ్యకూడలి (చౌరస్తా ) వరకు క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గం లో జరిగిన ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్య అని ఇది ఒక పిరికితనానికి నిదర్శనం అని తెలిపారు.ఇలాంటి ఉగ్ర దాడికి యావత్ భారత దేశం ప్రజలకు బాధాకరం ఐనప్పటికి వాళ్లకు సరైన గుణపాఠం నేర్పడానికి భారత ప్రభుత్వం వెనకడుగు వేయదు. ఇలాంటి క్లిష్టమైన సమయం లో యావత్ భారత దేశం ప్రజలు హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్, సిక్కులు అందరు మన ప్రధాన మంత్రి వెనుక నిలబడడానికి సిద్ధంగా ఉన్నారు. ఉగ్రవాదులే కాకుండా వారి వెనుక ఉన్న ఉగ్ర నాయకులకు వారి స్తావరాలకు చీల్చి చెండాడి నాశనం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఇంకా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల ముఖ్య ఉద్దేశం ఏంటంటే భారత దేశం లో హిందూ ముస్లిం లను విడదీసి వారి మధ్య ఘర్షణలు చేయాలన్నదే వారి సంకల్పం. కానీ అది ఎప్పటికి జరగదు అని భారత దేశం లో హిందూ ముస్లిం లు అన్నదమ్ముల వలె కలిసి ఉంటారని వారి సంకల్పం ఇక్కడ పని చేయదని ఈ సందర్బంగా తెలిపారు.ఈ క్యాండిల్ ర్యాలీ లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మొహమ్మద్ ఇబ్రహీం, అశ్రఫ్ హుస్సేన్, ముబీన్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, ఆమెర్, హబీబ్, మున్నా,జాఫర్, జోజో జోన్సన్,సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ నర్సింగ్ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్ చేసిన పాక్ హ్యాకర్లు




**న్యూఢిల్లీ ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. దీంతో ఇరు దేశాలు పోటాపోటీగా కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఈ తరుణంలో భారత ఆర్మీకి చెందిన నర్సింగ్ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్ అయ్యింది. పాకిస్థాన్‌కు చెందిన హ్యాకర్ గ్రూప్ టీమ్ ఇన్‌సేన్ పీకే ఈ హ్యాకింగ్‌కు పాల్పడింది. ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్‌సైట్ హ్యాక్ అయినట్లు శుక్రవారం గుర్తించారు. రెండు దేశాల సిద్ధాంతాలకు సంబంధించిన అంశాలతోపాటు ఇతర విషయాలను హ్యాకర్లు అందులో ఉంచారు. ఆడియో సందేశాలను పోస్ట్ చేశారు.కాగా, ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌ను ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహిస్తున్నది. దీని వెబ్‌సైట్ హ్యాక్ కావడంపై ఆ సంస్థ స్పందించింది. హ్యాకింగ్‌ను తొలగించేందుకు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ సహాయం తీసుకుంటున్నట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. అయితే పహల్గామ్‌లో ఉగ్రదాడి తర్వాత ఈ సంఘటన జరుగడం కలకం రేపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సంస్థల వెబ్‌సైట్ల భద్రతను మరింతగా పర్యవేక్షిస్తున్నారు.

# ఇరు దేశాలు సంయమనం పాటించాలి..

భారత్, పాకిస్థాన్‌లకు ఐక్యరాజ్యసమితి సూచన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ని భారత్ సహా యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. ఐక్యరాజ్యసమితి కూడా ఈ దాడిని హేయమైనదిగా అభివర్ణించింది. జమ్ముకశ్మీర్‌లో ఆందోళనకర పరిస్థితిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ నిశితంగా పరిశీలిస్తున్నారని ఐరాస అధికార ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ తెలిపారు. ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోందన్న ఆయన ప్రస్తుతం ఇరుదేశాలు సంయమనం పాటించాలని సూచించారు. 'జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది. పౌరులపై దాడి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. గుటెర్రస్ ఈ ఆందోళనకర పరిస్థితిని నిశితింగా పరిశీలిస్తున్నారు. భారత్-పాకిస్థాన్ దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నాం. ఇరుదేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చలతో వాటిని పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఉగ్రదాడికి ప్రతిగా సింధూ నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేయడంపై మీడియా ప్రశ్నించగా.. ఈ ఉద్రిక్తతల వేళ ఇరుదేశాలు సంయమనం పాటించి, పరిస్థితులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నామని చెప్పారు. గత మంగళవారం మధ్యాహ్నం పహల్గాంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు ప్రాణాలతో తప్పించుకున్నారు.

# ముదురుతున్న ఎండలు

గ్రామాల్లో మంచినీటి సమస్యలు

**కాకినాడ, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వేసవి కాలం ముదరడంతో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు మొదలయ్యాయి. చాలీచాలని నీటితో కాలం నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు అదనంగా కరెంటు కోతలతో ఏ రోజు నీరు వస్తుందో తెలియని పరిస్థితి. గ్రామాల ప్రజల దాహార్తి తీర్చే నిర్వహణ తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఆయా ప్రాంతాల్లో తరచూ ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజీల వల్ల కొన్ని గ్రామాలకు నీటి సరఫరా జరగడంలేదు. గత నెల రోజులుగా కరెంటు కోతలతో నీటి ఇబ్బందులు మరింత పెరిగాయి. కొన్ని గ్రామాలకు రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతోంది. కొన్నిచోట్ల కాంట్రాక్టు సిబ్బందికి ఎనిమిది నెలలుగా జీతాలు లేక ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకు లక్షలు వెచ్చించి ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసుకున్నా కరెంటు కోతలతో ప్రయోజనం లేకుండా పోయింది.

# యూపిలో వేయిమంది పాక్ జాతీయులు

## గుర్తించే పనిలో పడ్డ యోగి సర్కార్



**లక్నో ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై కఠిన ఆంక్షలు విధించింది. సింధు జలాలను రద్దు చేయడంతోపాటు- అన్ని రకాల దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకుంది. పాక్ జాతీయులు వీసాలు రద్దు చేసింది. భారత్ లో ఉన్న పాక్ జాతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఏప్రిల్ 29 లోపు పాక్ జాతీయులు ఏ ఒక్కరూ ఇండియాలో కనిపించొద్దని ఆర్డర్స్ పాస్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై భారత్ చర్యలు ముమ్మరం చేసింది. ఇప్పటికే పాక్ జాతీయులు వీసాలు రద్దు చేసిన భారత్.. వారిని దేశం నుంచి పంపించే చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. దేశంలో ఏమూలన పాకిస్తానీలు ఉన్నా గుర్తించి వారిని ఏప్రిల్ 29లోగా దేశం నుంచి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అమిత్ ఉత్తర్వులతో ఆయా రాష్ట్రాలు చర్యలు చేపట్టాయి. యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ పాక్ జాతీయులను గుర్తించే పనిలో పడ్డారు. యూపీలో పెద్ద ఎత్తున పాక్ జాతీయులు ఉన్నట్లు- గుర్తించారు. యూపీ పోలీసు ఉన్నతాధికారుల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం రాష్ట్రంలో 1,000 నుంచి 1,200 మంది పాకిస్తానీ జాతీయులు నివసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారిక బహిష్కరణ ఉత్తర్వు ఇంకా అందలేదు. ఆదేశం జారీ అయిన వెంటనే స్వదేశానికి తిరిగి పంపే పక్రియను ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసారన్ గడ్డి మైదానంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యగా భారత ప్రభుత్వం నిర్ధారించింది. తీవ్రవాదాన్ని అంతంచేయడమే లక్ష్యంగా నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేసింది.


# శాంతిభద్రతలపై రాజీలేదు

## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**కాకినాడ ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమకార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల మంతా సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు-మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు- మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు- చెప్పారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

# నేడు శ్రీకాకుళంలో చంద్రబాబు పర్యటన



**శ్రీకాకుళం,ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీకాకుళం జిల్లాలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో 'మత్స్యకారులకు చేయూత' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సముద్రంలో వేటకు విరామం సమయంలో మత్స్యకార కుటు-ంబాలకు ఆర్థిక సాయం కింద రూ. 20వేలు చొప్పున అందించనున్నారు. దీని ద్వారా 1,29,178 కుటు-ంబాలకు లబ్ధి చేకూరనుంది. ఈ మేరకు ప్రభుత్వం రూ.258 కోట్లు- ఖర్చు చేయనుంది. మధ్యాహ్నం 12.10 గంటలకు సీఎం చంద్రబాబు బుడగట్లపాలెంలోని అమ్మవారిని దర్శనం చేసుకుంటారు. అనంతరం మత్స్యకారులతో ముచ్చటిస్తారు. ఆ తర్వాత 1.50గంటలకు గ్రామంలో ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభకు చేరుకొని మత్స్యకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 500 మంది కూటమి కార్యకర్తలతో సమావేశమవుతారు.

# సమస్త లోకలను రక్షించే త్రిశక్తి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**
**-చారిత్రక నవలా చక్రవర్తి డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ చే "త్రిశక్తి వైభవం" పై ప్రత్యేక చర్చ**



**షాద్ నగర్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
త్రిశక్తి అంటే మహాకాళి (పార్వతి), మహా సరస్వతి మరియు మహాలక్ష్మి అనే మూడు దేవతలను కలిపి ఒక పేరనీ. ఈ మూడు దేవతలు ఇచ్ఛాశక్తి (ఆశించే శక్తి), జ్ఞానశక్తి (జ్ఞానాన్ని ఇచ్చే శక్తి), మరియు క్రియాశక్తి (క్రియలు చేసే శక్తి)లకు ప్రతిరూపాలుగా పరిగణించబడతారనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. సంస్కృతి సర్వ భూమ చారిత్రక నవలా చక్రవర్తి డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ త్రిశక్తి వైభవం ప్రత్యేక చర్చను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో దైవజ్ఞా శర్మ పాల్గొన్నారు .శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరా గాన సభలో జరిగిన త్రిశక్తి వైభవం ప్రత్యేక చర్చ కార్యక్రమానికి బిజెపి నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోకాన్ని అన్ని విధాల పాలించే త్రిశక్తి ఈ మూడు దేవతలు సమస్త లోకాలకు రక్షించేవారనీ వివరించారు. మరియు దుష్ట శక్తులతో పోరాడేవారు, మరియు జ్ఞానాన్ని అందించే వారు అని త్రిశక్తి యొక్క మహాత్యం ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రతి దేవత యొక్క ప్రత్యేకత ఒక రకంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్వతీ మాత (మహాకాళి) దుష్ట శక్తులను సంహరిస్తుంది, మహాలక్ష్మి సమస్త లోకాలకు రక్షించగలదనీ మరియు మహా సరస్వతి జ్ఞానాన్ని ప్రసాదిస్తుందనీ ఈ సందర్భంగా ఈ చర్చలో పేర్కొన్నారు. త్రిశక్తివైభవం అనేది మానవ జీవితంలో ముఖ్యమైన మూడు శక్తులైన ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, మరియు క్రియాశక్తిల యొక్క శక్తివంతమైన సమ్మేళనాన్ని సూచిస్తుందన్నారు. ఈ భావన హిందూ తత్వశాస్త్రం, తంత్రశాస్త్రం, మరియు శాక్త సంప్రదాయాలలో ముఖ్యంగా కనిపిస్తుందన్నారు. త్రిశక్తి వైభవం పై డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ కులంకుశంగా మాట్లాడారు. ఈ సభలో సినీ సరాగాలు అందరిని ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని శ్రీ వర్ధన్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా పలువురిని సత్కరించారు. కార్యక్రమంలో గాయని గాయకులు మంచి గీతాలపనలతో సభను రక్తి కట్టించారు. మోహన్ ట్రస్ట్ సమర్పించిన ఈ కార్యక్రమంలో మోహన్ ట్రస్ట్ అధ్యక్షులు పిఎంకె గాంధీ, చింది బద్రినాథ్, డా. మద్దిపట్ల విశ్వనాథ్, మునిరాజమ్మ, సాధనాల వెంకట స్వామి నాయుడు, అనిత కీర్తి, రవి మన్యు, ఎస్. సురేష్ రెడ్డి, శశిబాల, అనూష, భాగ్యలక్ష్మి, శ్రీ సిరి, కె.రవిప్రసాద్, ప్రేమారెడ్డి పోలా శ్రీనివాస్, కటకం భాస్కర గుప్తా, ఎం. రవియాదవ్, వడ్లకొండ వెంకట్రావు, కె.బి. శ్రీధర్ వంశీ కృష్ణ, డా. మహేష్ చంద్ర భరద్వాజ్, భీమన ముద్దు కృష్ణమ నాయుడు, ఆనంద్ సూరి, జె. శ్రీవిద్య, ఉదయ లక్ష్మి, సెల్వరాజ్, గాయనీ గాయకులు డా. వైఎస్. రామకృష్ణ, గంటి రామకృష్ణ, బి.ఎస్. చక్రవర్తి కె.శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వర్లు, స్వర కళ్యాణి, రాధికా శర్మ పి.వి.లక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# చందువట్లలో నకిలీ మందు కలకలం





**-పంట నష్టం రైతును పరామర్శించిన వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి**
**-రైతులను మోసం చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన కేవీఎన్ రెడ్డి**

**నాగర్‌కర్నూలు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూలు జిల్లా బిజినేపల్లి మండలంలోని చందువట్ల గ్రామంలో నకిలీ పురుగుమందు వాడకంతో వరి పంట పూర్తిగా నాశనమైంది. గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే రైతు తన పొలాల్లో పురుగుల విపత్తును ఎదుర్కొంటూ క్రిమిసంహారక మందు చల్లాడు. అయితే మందు చల్లిన కొద్ది రోజులకే చేలోని మొక్కలు ఎండిపోవడంతో రైతు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. సంపాదన నాశనం కావడంతో రాష్ట్ర వ్యవసాయ కమిషన్‌ను ఆశ్రయించాడు. రైతు ఫిర్యాదు నేపథ్యంలో వ్యవసాయ కమిషన్ సభ్యుడు కె.వీ.ఎన్. రెడ్డి స్వయంగా వరిచేను సందర్శించారు. పంట నష్టాన్ని పరిశీలించి, రైతును పరామర్శించారు. ఇప్పటికే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలన నిర్వహించారు. వారంతా వాడిన మందు నకిలీదే అని స్పష్టంగా నిర్ధారించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు కెవీన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, నకిలీ మందులు విక్రయిస్తున్న ఫర్టిలైజర్ దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గంభీరంగా వ్యవహరిస్తోందని, అదే తీరులో నకిలీ పురుగుమందులపై కూడా చర్యలు తీసుకోవడంలో ఏమాత్రం వెనుకాడబోదని తెలిపారు. ౖతులు వ్యవసాయ ఇనుప యంత్రాల వాడకమో, విత్తనాల ఎంపికలోనో, పురుగుమందుల కొనుగోలులోనో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రసీదు, బ్యాచ్ నెంబర్, ఎక్స్‌పైరీ తేదీ లాంటి వివరాలను ముందుగానే ధృవీకరించాలన్నారు. నకిలీ విత్తనాలూ, మందులూ పంట నాశనం చేసే ప్రమాదం మాత్రమే కాదు చివరికి రైతుల జీవనాధారాన్నే కుదించే ప్రమాదముందని తెలిపారు.

# పాడి పరిశ్రమ రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి









**వనపర్తి, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని గ్రామంలో పాడి పరిశ్రమ రైతు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి, విజయ డైరీ అధికారులు, బ్యాంకర్లు, పాడి రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, కె.వి.ఎన్. రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇటీవల విజయ డైరీకి 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం పట్ల, పాడి రైతుల పట్ల ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా, రాష్ట్రంలో పాడి రైతుల కోసం, వ్యవసాయ రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుండడం విశేషమని, రైతు కమిషన్ ఏర్పాటు ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.